క్లుప్తంగా

బీరన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని గురిజాలలోని బీరన్న ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో కమిటీ చైర్మన్ డ్యాక రవి మొక్కను నాటారు. కార్యక్రమంలో డైరెక్టర్ అల్లి శ్రీను, కురుమ సంఘం గౌరవ అధ్యక్షుడు అన్న రాజమల్లు, ఉపాధ్యక్షుడు ఆరె సుధాకర్, మాజీ వార్డు సభ్యులు ముదురుకోల రమేశ్, సంఘం మాజీ అధ్యక్షుడు అల్లి రవి, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ కొమ్మ రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా సునీల్‌కుమార్



ఖానాపురం : స్థానిక ఎఫ్ఏసీ ఎంపీడీఓగా ఎంపీఓ సునీల్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంపీడీఓగా పని చేసిన ఈగల భారతి ఉద్యోగ విరమణ పొందిన క్రమంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న సునీల్‌కుమార్‌కు ఎఫ్ఏసీ ఎంపీడీఓగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన్ను రావడంతో బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్‌కు ఉద్యోగులు, సిబ్బంది పలువురు అభినందనలు తెలిపారు.

పేద మహిళలకు చీరల పంపిణీ



పర్వతగిరి : మండలం గోపనపల్లిలోని ఐపీసీ మేనోర ప్రార్థనా మందిరంలో తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, పాస్టర్ ప్రభాకర్ బుధవారం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తొలుత కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ రమ్మ హైమావతి, సంఘ పెద్దలు జన్ను జక్కరియా, సరిత, లుధియా, గుండె సంతోశ్, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



చెన్నారావుపేట : మండలంలోని పత్తినాయక్ తండాను అమీనాబాద్ గ్రామ పంచాయతీలో విలీనం చేయాలని కోరుతూ తండావాసులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం తండావాసులు మాట్లాడారు. కొందరు మోసపూరిత రాజకీయాలకు తండాను బలి చేస్తున్నారని ఆరోపించారు. ఇతర సమస్యలను వివరించారు. తండావాసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే దిశగా చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో తండావాసులు ధరావత్ రాములు, రఘు, రవి, భీమా, రమేశ్, స్వామి, విజయ్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

4న జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

వర్ధన్నపేట : తెలంగాణ విద్యా పరిశోధన సంస్థ, తెలంగాణ సోషల్ స్టడీ ఫోరమ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 4న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు వరంగల్ నగరంలోని శంభునిపేట ప్రభుత్వ హైస్కూల్‌లో జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తామని సోషల్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు తాటిపాముల రమేశ్, ప్రధాన కార్యదర్శి పోలెపల్లి రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రభుత్వ, గురుకుల, మైనార్టీ విద్యాసంస్థల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల్లో పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. మీడియం వారీగా ప్రథమ బహుమతికి రూ.1516, ద్వితీయ బహుమతికి రూ.1016, తృతీయ బహుమతికి రూ.516నగదుతోపాటు షీల్డులు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

చెన్నారావుపేట : రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని ఖాదర్‌పేట శివారులో బుధవారం చోటు చేసుకుంది. వివరాలిలా.. సూర్యాపేటకు చెందిన జరుపుల జక్కయ్య ద్విచక్ర వాహనంపై నెక్కొండ నుంచి నర్సంపేట వస్తుండగా ఖాదర్‌పేట శివారులో వాహనం కల్వర్టును ఢీకొంది. దీంతో అతడి రెండు కాళ్లు విరిగిపోగా తీవ్ర గాయాలయ్యాయి. అతడిని స్థానికులు 108లో చికిత్స కోసం నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

వీధికుక్కలు.. వింత రోగాలు

- చర్మవ్యాధుల బారిన శునకాలు
- రోగాల బారిన పడతామని ఆందోళన





వింత రోగాల బారిన పడిన వీధికుక్కలు

సంగెం : మండలంలో వీధికుక్కలు కొద్ది రోజులుగా వింత రోగాల బారిన పడుతున్నాయి. కుక్కలకు ఒకదాని నుంచి మరొకదానికి చర్మవ్యాధులు సోకుతున్నట్టు కనపడుతోంది. లంపీస్కిన్ వైరస్ సోకుతున్నట్టు ప్రచారంలో ఉంది. కుక్కల ఒంటిపై బొచ్చు ఊడిపోవడం, దద్దుర్లు రావడం, చిన్నసైజులో కురుపులు, పుండ్లు ఏర్పడుతున్నాయి. కుక్కల ద్వారా మనుషులకు, పాడి జంతువులకు రోగం అంటుకుంటోందని పలువురు తెలిపారు. చర్మవ్యాధుల బారిన పడిన కుక్కలు ఇళ్లల్లోకి చొరబడుతుండడంతో రోగాల బారిన పడతామంటూ ప్రజల్లో ఆందోళన నెలకొంది. పలు గ్రామాల్లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. కుక్కలుకు ప్యారాసైట్ ఇన్ఫెస్టేషన్ వాధి బారిన పడుతుండడంతో వాటి శరీరంపై బొచ్చు ఊడిపోయి గజ్జిలాంటి దద్దుర్లు వస్తున్నాయని, మరికొన్ని కుక్కల కడుపులో లివర్‌లో ఇన్ఫెక్షన్లు ఏర్పడుతాయని పశువైద్యులు తెలిపారు.

కుక్కల నివారణ చర్యలు శూన్యం...

గ్రామాల్లో వీధికుక్కల బెడద ప్రజలను పీడిస్తోంది. రోజూ ఏదో ఒక చోట మనుషులను, జంతువులను కుక్కలు కరుస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వింత వ్యాధుల బారిన పడిన కుక్కలకు చికిత్స అందించకపోవడంతో అవి చనిపోతుండగా మరికొన్నిటికి రోగం అంటుకుంటోంది. ప్రభుత్వం, అధికారులు స్పందించి కుక్కలను వింత రోగాల నుంచి కాపాడడంతోపాటు ప్రజారోగ్యానికి భంగం కలుగకుండా చూడాలని జనం కోరుతున్నారు.

కుక్కల రోగాలతో ఆందోళన



గ్రామాల్లో చాలా రోజులుగా వీధికుక్కల బొచ్చు ఊడిపోయి గజ్జితో ఒంటిపై పురుగులు పడి చూడడానికి వెగటు పుట్టిస్తున్న దుస్థితి నెలకొంది. అలాంటి కుక్కలను చూస్తే భయం వేస్తోంది. వింత రోగం మనుషులకు, జంతువులకు సోకుతుందన్న ఆందోళన చోటు చేసుకుంటోంది. రోగాల బారిన పడిన కుక్కలు ఇళ్లల్లోకి వస్తుండడంతో పిల్లలు, వృద్ధులు భయంతో వణికిపోతున్నారు.

\- మేడిది సతీశ్, గ్రామస్తుడు, తిమ్మాపూర్

వ్యాధుల నివారణకు భారీగా ఖర్చు



వీధి కుక్కలకు చర్మ సంబంధిత వ్యాధులు సోకిన మాట వాస్తవమే. ఒక కుక్క నుంచి మరో కుక్కకు వ్యాధి సోకుతుంది. మనుషులకు సోకే అవకాశం లేదు. దాని నివారణకు డెర్మటైటీస్ ఐవర్‌మెక్టిన్ ఇంజక్షన్లు వారం రోజులపాటు వేయించాల్సి ఉంది. కుక్కల వ్యాధి నివారణ చర్యలు చాలా ఖర్చుతో కూడిన పని. వీధి కుక్కలను పట్టుకుని చికిత్స చేయాలంటే డాగ్ క్యాచర్లు అవసరం.

\- డాక్టర్ వల్లె రాజు, మండల పశువైద్యాధికారి

ప్రమాదాల నివారణే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై అరుణ్

నర్సంపేట : ప్రమాదాల నివారణే జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ధ్యేయమని స్థానిక ఎస్సై జి.అరుణ్ తెలిపారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మాసోత్సవాలకు ఎస్సై ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రమాదాల నివారణ కోసం ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజి సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. డ్రైవర్లు డ్యూటీ సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడొద్దని, రోడ్డుపై దృష్టి కేంద్రీకరించి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి మాట్లాడుతూ నెల రోజుల మాసోత్సవాల అనంతరం సిబ్బందికి ప్రమాదాల నివారణపై శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ నారాయణ, ఎస్‌డీఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి : మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి హామ్యానాయక్, రవీందర్‌రెడ్డి బుధవారం నివాళులర్పించి మాట్లాడారు. ఆర్థికవేత్తగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, ప్రధాన మంత్రిగా మన్మోహన్‌సింగ్ ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. మన్మోహన్‌సింగ్ స్ఫూర్తిని కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పాలకుర్తి సోమేశ్వరాలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే అన్ని రంగాల్లో ఉన్నతి



మాట్లాడుతున్న లక్కమారి కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోనె శ్రీనివాస్

- లక్కమారి కాపు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్

సంగెం : ఐక్యతతోనే సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఇతర అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించగలమని లక్కమారి కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని వంజరపల్లిలో లక్కమారి కాపు పొదుపు సంఘం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం రజతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పొదుపు సంఘం ఏర్పాటు చేసుకుని 25 ఏళ్లుగా ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నట్టు చెప్పారు. అన్ని గ్రామాల్లోనూ పొదుపు సంఘాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం, నాయకులు మంద రాజమల్లు, అనుముల సర్సిరెడ్డి, గూడ సుదర్శన్‌రెడ్డి, రవీందర్, ఏడాకుల మల్లారెడ్డి, కూస రవి, గోనె మల్లారెడ్డి, పెంతల స్రవంతి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : తన నివాసంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందలో..



అంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబురాలు



ఖానాపురం : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



చెన్నారావుపేట : సిద్దార్థ హైస్కూల్‌లో..

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, నెక్కొండ, చెన్నారావుపేట, ఖానాపురం, నల్లబెల్లి, దుగ్గొండి, సంగెం, గీసుకొండ, రాయపర్తి, తదితర మండలాల్లో మంగళవారం అర్ధరాత్రి నుంచి న్యూ ఇయర్ సంబురాలు అంబరాన్నంటాయి. అన్ని వర్గాల ప్రజలూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేక్‌లు కట్ చేశారు. పలు చోట్ల నృత్యాలతో కులమతాలకు అతీతంగా యువత, ఉద్యోగులు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. బుధవారం తెల్లవారుజాము నుంచే ఇళ్ల ముందు బాలికలు, యువతులు ముగ్గులు వేస్తూ పండగ వాతావరణాన్ని తలపించారు. పలువురు కుటుంబాలతో ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హమాలీల కూలి రేట్లు పెంచాలి

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు



మాట్లాడుతున్న చెన్నకేశవులు

వర్ధన్నపేట : సివిల్ సప్లయిస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంఎల్ఎస్ పాయింట్లలో పని చేస్తున్న హమాలీ కార్మికుల కూలి ధరలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద హమాలీ కార్మికులు బుధవారం చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంఎల్ఎస్ పాయింట్లలో హమాలీలు సుమారు 40 ఏళ్లుగా బాధ్యతగా పని చేస్తున్నారని చెప్పారు. అలాగే 15 ఏళ్ల క్రితం యూనియన్లతో జరిగిన ఒప్పందం ప్రకారం రెండేళ్లకోసారి హమాలీల కూలి రేట్లు పెంచాల్సి ఉండగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. హమాలీ కార్మికుల శ్రమను ప్రభుత్వం దోచుకుంటోందని మండిపడ్డారు. తక్షణమే ఒప్పందం జీఓను విడుదల చేసి ధరలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతేడాది నవంబర్‌లో జరిగిన ఒప్పందాన్ని అమలు చేయని పక్షంలో ఏరియా సెక్రటరీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బి.శ్రీనివాస్, జి.భిక్షపతి, జి.మోహన్, కె.శ్రీనివాస్, జి.రవి, వై.భుజంగం, జి.సుమన్, వై.వేణు, జి.సామేలు, కె.శ్రీకాంత్, బి.ప్రకాశ్, వి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నర్సంపేట : పట్టణానికి చెందిన ప్రైవేటు అధ్యాపకుడు జావిద్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా ఆయనకు వైద్యం కోసం కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ విభాగం అధ్యాపకులు బుధవారం రూ.35 వేల నగదు సాయం అందజేశారు. తొలుత జావిద్‌ను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరుపై అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మాదాసి కనకయ్య, నాగుర్ల సంజీవరావు, సురేశ్, రఘుపతి, నాగరాజు, సుమన్, అశోక్, సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

మెపా ఆధ్వర్యంలో..



చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన చిరుతం సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ముదిరాజ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ఆధ్వర్యంలో రూ.30 వేల 300 సాయం అందజేశారు. తొలుత సంపత్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు, నాయకులు జెట్టబోయిన వీరభద్రయ్య, వరంగంటి సంతోశ్, దండు చిరంజీవి, రామకృష్ణ, రాజు, నర్సంపేట డివిజన్ గౌరవ అధ్యక్షులు పిట్టల కుమారస్వామి, ఓరుగంటి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం

- బీజేపీ జిల్లా నాయకుడు ప్రతాప్



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ప్రతాప్

ఖానాపురం : రైతుల సంక్షేమం, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ ప్రాధాన్యత ఇస్తున్నట్టు బీజేపీ జిల్లా నాయకుడు కంభంపాటి ప్రతాప్ తెలిపారు. పీఎం కిసాన్ సాయాన్ని కేంద్ర ప్రభుత్వం రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతూ ప్రకటించిన క్రమంలో మండల కేంద్రంలో ప్రధాని మోదీ చిత్రపటానికి నాయకులు, రైతులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడారు. రైతులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందే దిశగా ప్రధాని మోదీ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. రైతులకు అనేక సబ్సిడీలు అందిస్తూ కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. తయారీకి పెద్దమొత్తంలో ఖర్చు అవుతున్నప్పటికీ యూరియాను రూ.270కి మాత్రమే అందిస్తున్నట్టు వివరించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, అభివృద్ధిని అర్హులైన రైతులు తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, మల్లారెడ్డి, సుధాకర్‌రావు, రాజేందర్, శ్రీనివాస్, వెంకటనర్సయ్య, శ్రీరాం, వెంకటేశ్, జల్లి మధు, విష్ణు, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

భగత్ యువజన సంఘం కమిటీ ఎన్నిక



అటికె దేవేందర్



యాకస్వామి

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేటలో భగత్ యువజన సంఘం కమిటీని ఎఫ్‌పీఓ చైర్మన్ కత్తాల వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అటికె దేవేందర్, ఉపాధ్యక్షుడిగా కొన్కటి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా కొడిమాల యాకస్వామి, కన్వీనర్‌గా కోరె సుధాకర్, సహాయ కార్యదర్శిగా ప్రభాకర్, సభ్యులుగా కొడిమాల సురేశ్, కరుణాకర్‌రావు, పోతరాజు కరుణాకర్, కొన్కటి రాజు, జింకల అశోక్, కర్రె రమేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, లింగయ్య, సుదర్శన్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ..

దుగ్గొండి : మండలంలోని మహ్మదాపురంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాడబోయిన రాజయ్య, ఎడ కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా బొడిగె సుధాకర్, సహాయ కార్యదర్శిగా ఎడ బాబు, కోశాధికారిగా చొప్పరి రవి, కార్యవర్గ సభ్యులుగా నేదురు మొగిలి, ముద్రబోయిన చిరంజీవి, ఇరుసవడ్ల రాజశేకర్, చొప్పరి శ్రీను ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు రాజయ్య మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటామని తెలిపారు.



చెన్నారావుపేట : తాపీ సంఘం కార్యవర్గం

తాపీ సంఘం కమిటీ..

చెన్నారావుపేట : మండలంలోని కోనాపురం గ్రామంలో తాపీ సంఘం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కీసరి శివ, ఉపాధ్యక్షుడుగా పోతరాజు కొమ్మాలు, కోశాధికారిగా కొమ్మ రమేశ్, కార్యదర్శిగా అన్నెబోయిన నాగరాజు, సభ్యులుగా కీసరి కృష్ణ, కీసరి బాబు, కీసరి సదయ్య, మడత రవి, పోతురాజు సదయ్య, మల్లేశ్, రాజు, దొంగల మల్లయ్య, సాంబయ్య, రాజేశ్, కల్యాణ్, రమేశ్ ఎన్నికయ్యారు.

'రామానుజ' ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ



నర్సంపేట : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దాస్యం రూపావతి, తదితరులు

నర్సంపేట : పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీరామానుజ ఫౌండేషన్ ట్రస్ట్ 2025 క్యాలెండర్‌ను ట్రస్ట్ అధ్యక్షులు దాస్యం రూపావతి, సముద్రాల శఠగోపచార్య, అర్చకుడు ముడుంబై రామాచార్యులు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యతిపతి శ్రీధర్, శ్రీనివాస్, కొండా కృష్ణ, శ్రీదేవి, శ్రీవిద్య, అంజలి, లంకా నిర్మల, సంతోశ్, ఆండాలు, తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్..



నల్లబెల్లి : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లబెల్లి : మండల కేంద్రంలో డీటీఎఫ్ డైరీ, క్యాలండర్‌లను ఎంఈఓ వసంత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కూనమల్ల కొమ్మాలు మాట్లాడారు. తక్కుగూడ హెచ్‌ఎంపై దాడిని ఖండించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మహేందర్‌రెడ్డి, తూముల రఘువీర్, రవీందర్, గోవర్ధన్, యాకూబ్‌రెడ్డి, నటరాజ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అర్హుల గుర్తింపులో పారదర్శకత కీలకం

- ఎంపీడీఓ అరుంధతి



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ అరుంధతి

దుగ్గొండి : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించడంలో పారదర్శకంగా సర్వే చేయడం కీలకమని ఎంపీడీఓ అరుంధతి తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం, తొగర్రాయి, నాచినపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను బుధవారం ఆమె ప్రత్యక్షంగా పరిశీలించి సూచనలు చేశారు. అర్హులను లబ్ధి చేకూర్చేలా సర్వే చేయాలని చెప్పారు. సర్వేలో వివక్ష లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్ గౌడ్, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెట్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ రేణుకాదేవి, జూనియర్ అసిస్టెంట్ శత్రుఘ్నరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కొండల్‌రెడ్డి, ఆనందర్, వాణి, తదితరులు పాల్గొన్నారు.

సేవా పతకాలకు ముగ్గురు పోలీసుల ఎంపిక

గీసుకొండ : మండలానికి చెందిన ముగ్గురు పోలీస్ సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది సేవా పతకాలకు ఎంపిక చేసింది. ఈ మేరకు హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవిగుప్తా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 8 మంది పోలీసు సిబ్బందిని సేవా పతకాలకు ఎంపిక చేయగా అందులో గీసుకొండ మండలానికి చెందిన ముగ్గురికి ఈ గౌరవం దక్కడం విశేషం. గీసుకొండకు చెందిన దోపతి మాధవరెడ్డి, మచ్చాపూర్‌కు చెందిన బిల్లా జనార్దన్, అప్పని సదానందం సేవా పతకాలకు ఎంపికయ్యారు. మాధవరెడ్డి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్ టాస్క్‌ఫోర్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. బిల్లా సదానందం వరంగల్ ఏఆర్ ఎస్సైగా, బిల్లా జనార్దన్ ములుగు జిల్లా కేంద్రంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నెల 26న హైదరాబాద్‌లో జరిగే గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల చొప్పున నగదు పురస్కారంతో పాటు సేవా పతకాలను అందించనున్నట్లు రవిగుప్తా జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.